# ఎన్ఐఎన్‌లో సైన్స్ వారోత్సవాలు ప్రారంభం

**దిశ, సికింద్రాబాద్** : తార్నాకలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)లో సైన్స్ వారోత్సవాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డీఆర్డీవో మి స్సెల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బీవీహెచ్ఎస్ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఇప్పటి వరకు ఎంతో మంది పేరున్న గొప్ప శాస్త్రవేత్తలు జన్మించి, దేశానికి ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. వారిలో కొంత మంది పేర్లు మాత్రమే ప్రజలకు తెలుసని, అందరి పేర్లను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో విద్యార్థు



లను శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ వేడుకలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

Wed, 23 February 2022
https://epaper.dishadaily.com/c/66417531

# ఎన్ఐఎన్‌లో ఘనంగా సైన్స్ వారోత్సవ వేడుకలు ప్రారంభం



**తార్నాక,22ఫిబ్రవరి(ఆదాబ్ హైదరాబాద్):** తార్నాకలోని నేషనల్ ఇన్స్టిట్యూ షన్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) లో సైన్స్ వారోత్సవ వేడుకలను మంగళ వారం ఘనంగా ప్రారంభించారు.75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా 'ఫెస్టివల్ ఆఫ్ స్కోప్ (సైన్స్ కమ్యూనికేషన్ పాపులరైజేషన్ అండ్ ఇట్స్ ఎక్స్ టెన్షన్ ) ఫర్ ఆల్ పేరుతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు.ఈ వేడుకలు ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథిగా డీఆర్ డివో మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బీవీహెచ్ఎస్ మూర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఇప్పటి వరకు ఎంతో మంది పేరున్న గొప్ప శాస్త్రవేత్తలు జన్మించి,తమ సేవలతో దేశానికి ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు.వారిలో కొంత మంది పేర్లు మాత్రమే ప్రజలకు తెలుసని, అందరి పేర్లను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. భవి ష్యత్తులో విద్యార్థులను శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దే లక్ష్యం తో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 75 కేంద్రాలలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పరిశోధనా సంస్థలు ఎంతో శ్రమించాయని కొనియాడారు. ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. హేమలత మాట్లాడుతూ దేశంలో విటమిన్ ఏ లోపం , ఐరన్ లోపం , పోషకాహార లోపాలను నిర్మూ లించేందుకు తమ సంస్థ చేసిన కృషిని వివరించారు. వేడుకల కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్ జి.భానుప్రకాష్ రెడ్డి , కన్వీనర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థలైన డీఎస్ , డీబీటీ, సీఎస్ఐఆర్ , ఎంవోఈఎస్ , డీవోఎస్ , ఇస్రో , డీఏఈ , ఐసీఎంఆర్, డీఆర్డీవో, ఏఐసీటీఈ , ఇగ్నో , ఇస్రో తదితర సంస్థలతో కలిసి ఈ ఉత్సవాల ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఏడు రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో అంశంపై ఈ వేడుకలు జరుగుతాయని తెలిపారు.

ఇందులో భాగంగా ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిం చేందుకు ఈ వేడుకలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ

# సైన్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

## డీఆర్డీవో మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బీవీహెచ్ఎస్ మూర్తి

**నవతెలంగాణ-ఓయూ**

విద్యార్థులు సైన్స్ పట్లా అవగాహన పెంపొందించుకోవాలని డీఆర్డీవో మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బీవీహెచ్ఎస్ మూర్తి అన్నారు. తార్నాకలోని నేషనల్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)లో సైన్స్ వారోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 'ఫెస్టివల్ ఆఫ్ స్కోప్ (సైన్స్ కమ్యూనికేషన్ పాపులరైజేషన్ అండ్ ఇట్స్ ఎక్స్టెన్షన్) ఫర్ ఆల్' పేరుతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఇప్పటి వరకు ఎంతో మంది పేరున్న గొప్ప శాస్త్రవేత్తలు జన్మించి, తమ సేవలతో దేశానికి ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. వారిలో కొంత మంది పేర్లు మాత్రమే ప్రజలకు తెలుసని, అందరి పేర్లను ప్రజలు, విద్యార్థులు, యూత్, తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులను శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 75 ఎంపిక చేసిన కేంద్రాలలో ఈ



వేడుకలను నిర్వహిస్తున్నామని వాటిలో ఒకటి ఎన్ఐఎన్, మరొకటి వరంగల్‌లోని ఎన్ఐటీ అని చెప్పారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పరిశోధనా సంస్థలు ఎంతో శ్రమించాయని కొనియాడారు. ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. హేమలత మాట్లాడుతూ దేశంలో విటమిన్ ఏ లోపం, ఐరన్ లోపం, పోషకాహార లోపాలను నిర్మూలించేందుకు తమ సంస్థ చేసిన కృషిని వివరించారు. వేడుకల కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్ఎఎస్ శాస్త్రవేత్త డాక్టర్ జి. భానుప్రకాశ్ రెడ్డి, కన్వీనర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థలైన డీఎస్, డీబీటీ, సీఎస్ఐఆర్, ఎంవోఈఎస్, డీవోఎస్, ఇస్రో, డీఏఈ, ఐసీఎంఆర్, డీఆర్డీవో, ఏఐసీటీఈ, ఇగ్నో, ఇస్రో తదితర సంస్థలతో కలిసిఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏడు రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో అంశంపై ఈ వేడుకలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ వేడుకలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వారం రోజుల్లో వివిధ థీమ్స్ పై ప్రసంగాలు ఉంటాయి అని చెప్పారు.

నవతెలంగాణ Wed, 23 February 2022
https://epaper.navatelangana.com/c/66409670

# పరిశోధనలపై యువత దృష్టి సారించాలి

**ఈనాడు, హైదరాబాద్:** శాస్త్ర, సాంకేతిక పరిశోధనలపై యువత దృష్టి సారించాలని డీఆర్‌డీవోలోని క్షిపణులు, వ్యూహాత్మక వ్యవస్థల విభాగం డైరెక్టర్ జనరల్ డా.బీవీ హెచ్ఎస్ మూర్తి అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఎన్ఐఎన్(జాతీయ పోషకాహార సంస్థ)లో 'శాస్త్ర విజ్ఞానం సర్వత్రా శ్లాఘనీయం' పేరిట జాతీయ విజ్ఞాన వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన మూర్తి ప్రసంగించారు. క్షిపణుల సాంకేతికతలో స్వయం సమృద్ధి సాధించడమే కాక.. దేశీయంగా అంకుర సంస్థలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

**75ఏళ్ల ప్రగతిని చాటేలా..** శాస్త్ర సాంకేతిక రంగాల్లో 75 ఏళ్లలో సాధించిన ప్రగతిని తెలుసుకునేలా ప్రదర్శన ఏర్పాటుచేశామని ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ సంచాలకులు డా.హేమలత అన్నారు. ప్రముఖుల ప్రసంగాలు, ప్రదర్శనలు, ప్రగతిని చాటే వీడియోలు, అవార్డులు ఇలా ప్రతి అంశంలోనూ 75 చొప్పున ఉండేలా ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశామని చెప్పారు. తెలుగురాష్ట్రాల్లో 5 చోట్ల ఉత్సవాలు జరుగుతున్నాయని వివరించారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ముఖ్య సాంకేతిక విజ్ఞాన కార్యాలయం ఆధ్వర్యంలో ఎన్ఐఎన్ వేదికగా ఈ వైజ్ఞానిక ప్రదర్శన ఫిబ్రవరి 22-28 వరకు ఉంటుందని తెలిపారు. డీఎస్‌టీ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ), డీబీటీ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ), సీఎస్ఐఆర్(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్), ఎంవోఈఎస్ (మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్), ఇస్రో(ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్) డీఏఈ(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సస్టైనబిలిటీ అండ్ ఎన్విరాన్‌మెంట్), ఐసీఎంఆర్(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్), డీఆర్‌డీవో(డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్) ఇలా 8 కేంద్ర పరిశోధన, సాంకేతిక, వైజ్ఞానిక సంస్థలు భాగస్వామ్యం అయ్యాయి. సీనియర్ శాస్త్రవేత్త, ప్రజారోగ్యం విభాగం అధిపతి డా.ఎ. లక్ష్మయ్య, ఎన్ఐఎన్ సీనియర్ శాస్త్రవేత్త, కార్యనిర్వాహక కార్యదర్శి డా.జి.భానుప్రకాష్‌రెడ్డి, కన్వీనర్ శాస్త్రవేత్త డా.సుబ్బారావు ఎం గవరవరపు తదితరులు పాల్గొన్నారు.




వారోత్సవాలను ప్రారంభిస్తున్న డా.బీవీహెచ్ఎస్ మూర్తి, చిత్రంలో డా.హేమలత, డా.భానుప్రకాశ్‌రెడ్డి, డా.ఎ.లక్ష్మయ్య, డా.సుబ్బారావు ఎం గవరవరపు

# నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

**లాలాపేట:** నూతన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని దేశాభివృద్ధికి అవసరమైన పరిశోధనలు కొనసాగించాలని మిస్సైల్ ఆండ్ స్ట్రాటజిక్ సిస్టం డీఆర్‌ఈఓ డైరెక్టర్ జనరల్ డా. బీవీహెచ్ఎస్ మూర్తి సూచించారు. తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్)లో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా మంగళవారం సైన్స్ వీక్ ఫెస్టివల్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ సైన్స్ ఆండ్ టెక్నాలజీ రంగంలో సంభవిస్తున్న నూతన ఆవిష్కరణలు, అభివృద్ధిని తెలుకునేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. నిత్య జీవితంలో సైన్స్ ప్రాధాన్యతను తెలుసుకోవచ్చన్నారు. అనంతరం సైన్స్ ఎక్స్‌పోను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి హాజరైన సైంటిస్టులు, పరిశోధకలు పోస్టర్ ప్రజెంటేషన్, మోడల్స్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత, సైంటిస్టు డా. భానుప్రకాష్‌రెడ్డి, సైంటిస్టు డా. ఏ. లక్ష్మయ్య, డా. సుబ్బారావు, పలువురు పరిశోధకులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



**సైన్స్ వీక్ ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తున్న డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ బీవీహెచ్ఎస్ మూర్తి**

సాక్షి హైదరాబాద్
Wed, 23 February 2022
https://epaper.sakshi.com/c/66414434

న్.బల్‌రాం,నరేష్ పాల్గొన్నారు.

పిలిచి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.



# విద్యార్థులను ఆలోచింపజేసిన ఎక్స్‌పో

## తార్నాక ఎన్‌ఐఎన్‌లో సైన్స్ వారోత్సవాలు ప్రారంభం



ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బీవీహెచ్ఎస్ మూర్తి



**ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన మిసైల్, రాకెట్లను తిలకిస్తున్న విద్యార్థులు**

**లాలాపేట:** సైన్స్ వారోత్సవాల సందర్భంగా తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థలో మంగళవారం ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్‌పోను డీఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ డా. బీవీహెచ్ఎస్ మూర్తి ముఖ్యతిథిగా ప్రారంభించారు. ఎక్స్‌పో వారం రోజుల పాటు కొనసాగుతుందని ఎన్ఐఎన్ అధికారులు తెలిపారు. ఎక్స్‌పోను నగరంలోని పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు సందర్శించారు. ఎక్స్‌పోలో సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలపై ప్రదర్శించిన మోడల్స్, పోస్టర్లు పరిశోధకులను, విద్యార్థులను ఆలోచింపజేసింది. ఎక్స్ పోలో డీఆర్‌డీఎల్ వారు ఏర్పాటు చేసిన బ్రహ్మోస్, ఆకాష్, అస్త్రా వంటి మిస్సైల్స్, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నూతన టెక్నాలజీ పద్ధతులు, ఆహార పదర్థాల కల్తీని ఏవిధంగా తెలుసుకోవాలి, ఎలాంటి డైట్ తీసుకోవాలనే అనే అంశాలపై ఏర్పాటు చేసిన మోడల్స్, పోస్టర్లు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎన్ఐఎన్ డైరెక్టర్ హేమలత, పలువురు సైంటిస్టులు పాల్గొన్నారు.

### సైన్స్‌పై ఆసక్తి పెరిగింది..



ఎక్స్‌పోను తిలకించడం వలన ఆనందం, అహ్లాదం కలుగుడంతో పాటు సైన్స్ సబ్జెక్టుపై మరింత ఆసక్తి పెరిగింది. భవిష్యత్‌లో సైంటిస్టునవుతా. అవకాశం కల్పించిన ఎన్ఐఎన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతులు – అఫ్రీన్, 8వ తరగతి, ఉద్భవ్ హైస్కూల్, రసూల్‌పుర

### సైన్స్ ప్రాముఖ్యత తెలిసింది..



ఎన్ఐఎన్‌లో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో ద్వారా నిత్య జీవింతలో సైన్స్ ప్రాముఖ్యత తెలిసింది. ఎలాంటి పోషకాహారం తీసుకోవాలి. ఏ వయస్సుల వారు ఏ డైట్ పాటించాలనే అంశాలను తెలుసుకున్నాం. దీంతో పాటుగా రాకెట్ లాంచింగ్‌ను స్క్రీన్‌పై కళ్లకు కట్టినట్లుగా చూపించారు. – రిషిత, 8వ తరగతి, ఉద్భవ్ హైస్కూల్, రసూల్‌పుర

Wed, 23 February 2022
https://epaper.sakshi.com/c/66414474

11:13 75%

# ఎన్.ఐ.ఎన్ లో సైన్స్ వారోత్సవాలు ప్రారంభం

**సికింద్రాబాద్, ఏఎం న్యూస్:** తార్నాకలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ( ఎన్.ఐ.ఎన్ ) లో సైన్స్ వారోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు . 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న ' ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ' లో భాగంగా ' ఫెస్టివల్ ఆఫ్ స్కోప్ ( సైన్స్ కమ్యూనికేషన్ పాపులరైజేషన్ అండ్ ఇట్స్ ఎక్స్టెన్షన్ ) ఫర్ ఆల్ ' పేరుతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు . ఈ వేడుకలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డీఆర్డీవో మిస్సైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ బీవీహెచ్ఎస్ మూర్తి హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఇప్పటి వరకు ఎంతో మంది పేరున్న గొప్ప శాస్త్రవేత్తలు జన్మించి , తమ సేవలతో దేశానికి ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు . వారిలో కొంత మంది పేర్లు మాత్రమే ప్రజలకు తెలుసని , అందరి పేర్లను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు . భవిష్యత్తులో విద్యార్థులను శాస్త్రవేత్తలు , సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు . దేశవ్యాప్తంగా 75 కేంద్రాలలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు . దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పరిశోధనా సంస్థలు ఎంతో శ్రమించాయని కొనియాడారు . ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ . హేమలత మాట్లాడుతూ దేశంలో విటమిన్ ఏ లోపం , ఐరన్ లోపం , పోషకాహార లోపాలను నిర్మూలించేందుకు తమ సంస్థ చేసిన కృషిని వివరించారు . వేడుకల కార్యనిర్వాహక కార్యదర్శి , ఎన్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్ జి . భానుప్రకాశ్ రెడ్డి , కన్వీనర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ దేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థలైన డీఎస్ , డీబీటీ , సీఎస్ఐఆర్ , ఎంవోఈఎస్ , డీవోఎస్ , ఇస్రో , డీఏఈ , ఐసీఎంఆర్ , డీఆర్డీవో , ఏఐసీటీఈ , ఇగ్నో , ఇస్రో తదితర సంస్థలతో కలిసి ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు . ఏడు రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో అంశంపై ఈ వేడుకలు జరుగుతాయని తెలిపారు . ఇందులో భాగంగా ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు . ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ వేడుకలు ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు . విద్యార్థు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.